01ATP06F_01ATP06F.qxd 06-09-2024 PM 10:40 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 07 సెప్టెంబర్ 2024 పేజీలు: 04

అనంతలో హోరాహోరీగా దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

- తొలి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకు ఆలౌట్ అయిన ఇండియా-సి జట్టు - రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డ ఇండియా-డి జట్టు

- లెప్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ ధాటికి ఇండియా-డి జట్టు స్కోరు 206కి - 5 వికెట్లు తీసిన మనవ్ సుతార్ - అర్ధసెంచరీలో రాణించిన వ్రేయస్స్ అయ్యర్, పడిక్కిల్

దిలీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ దృశ్యం, ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

దులీప్ ట్రోఫీలో భాగంగా ప్రధాన మైదానంలో జరుగుతున్న అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ ఇండియా-సి, డి జట్ల మధ్య మ్యాచ్ శుక్రవారం హోరాహోరీగా సాగింది. ఇరు జట్లు బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండటంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది. రాణించిన ఇంద్రజిత్.. ఇండియా-సికి స్వల్ప ఆధిక్యం : ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా-సిజట్టు 48.3 ఓవర్లలో 168 మిగతా 3 లో...

స్థానిక టిడిపి నేతలే.. ఇసుక ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారు

- వారి వెనుక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉన్నారు

- సీఎం చంద్రబాబునాయుడు, సిబిఐకి లేఖలు రాశా

- రాయదుర్గం ప్రాంతంలో అక్రమ చర్యలను అడ్డుకుంటూనే ఉంటా

- బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

బిజెపి నేత రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యే, టిడిపి నేత కాలవ శ్రీనివాసులుపై ఫైర్ అయ్యారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వ్యభిచార గృహాలు మినహా అన్ని కార్యక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని మట్కా జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని, ఇసుక, ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ప్రస్తుతం స్థానిక టిడిపి నేతల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని వీటి వెనుక కాలవ శ్రీనివాసులు హస్తం ఉందని అనుమానించాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ నాయకులు శ్రీమన్నారాయణ గురువారం అనంతపురంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణను మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం అనంతపురంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఖండించడంతోపాటు స్థానిక టీడీపీనాయకులపైన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలుచేయడం చర్చనీయాంశంగా మారింది. బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ విషయంలో తాను అడ్డు తగులుతున్నానన్న కారణంతోనే కొందరు క్రషర్స్ యజమానులతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయించి నాపై ఆరోపణలు చేయించారన్నారు. నాపై ఆరోపనలు చేసిన శ్రీమన్నారాయణ, తనకెవరో తెలియదని, తమ ప్రాంతంలో 420 శివ అంటారని ఆయన విమరి ్శంచారు. శ్రీమన్నారాయణ గతంలో ఐపి ఎత్తి కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, ఎందరికో మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాలవ శ్రీనివాసులు 20 కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పును తీర్చేందుకు క్రషర్స్ యజమానులంతా కప్పం చెల్లించే రీతిలో టన్ ్నకు 25 రూపాయలు చొప్పున అందరూ ఇవ్వాల్సిందేనని శ్రీమన్నారాయణ బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గంలో ఇసుక, ఐరన్ ఓర్ తదితర వాటిని టిడిపి వర్గీయులు అక్రమంగా తరలిస్తున్నారని వాటిని నిలుపుదల చేయకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని కాపు రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్‌లో ఐరన్ ఓ ర్ నిల్వలను ఎవరు అక్రమంగా తరలిస్తున్నారో విచారణ చేయాలని సీబిఐ డైరెక్టర్‌కు లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లపైన, ఇప్పుడు ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో విచారణ చేయాలని సిబిఐకి ఈనెల 4వ తేదినే లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారని ఈ మధ్య కాలంలో మీడియాలో నాపైన కూడా ఆరోపనలు చేస్తూ వార్త క థనాలు రావడంతో నాపై కూడా విచారణ జరిపించాలని సిబిఐకి లేఖ రాసినట్లు ఆయన మిగతా 3 లో...

వరద బాధితులకు 40 టన్నుల టమోటా సరఫరా

- టమోటా మండి ఓనర్స్, ట్రాన్స్‌పోర్టు వారిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

టమోటాను విజయవాడ వరద బాధితులకు పంపిస్తున్న దృశ్యం

వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74 ఏళ్ల వయస్సులో కూడా నిత్య యువకుడిలా పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వతు సాయంగా టమోటా మండి ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. అనంతపురం మార్కెట్ నుంచి 40 టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. ఈ టమోటాను విజయవాడకు రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు లారీ ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా వాహనాలను విజయవాడకు పంపారు. సునీత జెండా ఊపి వాహనాలను లాంఛనంగా పంపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ9.. కనివిని ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలు మిగతా 3 లో...

వినాయకుని నిమజ్జనం చేస్తే తులసి మొక్క వస్తుంది

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వినూత్న ప్రయోగం

- కాలుష్య నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న దృశ్యం

వినాయక చవితి సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన వినూత్న ప్రయోగంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశంసలు కురిపించారు. ఇవాళ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద కాలుష్య నియంత్రణ అధికారులు మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మినారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ముందుగా ఈ విగ్రహాల యొక్క ప్రాధాన్యతను వారు తెలుసుకున్నారు. చిన్న పరిణామంలో ఉన్న ఈ విగ్రహాన్ని 5 రోజులపాటు పూజించి తర్వాత ఒక కుండీలో నిమజ్జనం చేస్తే అందులో నుంచి ఒక తులసి మొక్క మిగతా 3 లో...

02ATP27_02ATP27.qxd 06-09-2024 PM 10:39 Page 1

3వ రోజు విరాళాల సేకరణ

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

విరాళాలను సేకరిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరణ ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల విరాళాలు ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మూడవ రోజు స్థానిక మార్కెట్ యార్డు పరిసరాల్లో, ఉచిత డిఎస్సీ అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరూ ఒక్క రూపాయి అనే నినాదంతో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు సెక్రెటరీ ఈశ్వర్‌ప్రసాద్ అనుమతితో శుక్రవారం జరిగే సంతలో అక్కడున్న వారితో విరాళాలు సేకరించడం జరిగింది. అదే విధంగా ఉచిత డిఎస్సీ శిభిరం దగ్గర భోజన విరామ సమయంలో ఉచిత డిఎస్సీ సమన్వయ కర్త సంగప్ప అనుమతితో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీధర్, వాలెంటీర్లు పురుషోత్తం, ప్రకాష్, నవీన్, శ్రీధర్, సాయి రాము, లోకేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన యన్‌బీకే ఫ్యాన్స్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 06 ప్రభాతవార్త,

ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని నందమూరి బాలకృష్ణగారి తనయుడు మోక్షజ్ఞా జన్మదిన సందర్భంగా శుక్రవారం బ్రహ్మసముద్రం బాలకృష్ణ ఫ్యాన్ మోక్షజ్ఞా నన్మదిన నందర్భంగా కేక్‌కటింసేసి సంభరాలు జరుపుకొన్నారు అనంతరం జిల్లాపరిషత్ పాఠశాల,ప్రైమరీ స్కూల్,అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగావున్న బాలకృష్ణ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

వినాయక మండపాల నిర్వాహకులతో తహశీల్దారు సమావేశం

కంబదూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

మండల వ్యాప్తంగా వినాయక మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులతో మండల తహశీల్దారు బాలకిషన్ వుక్రవారం పోలీసు శాఖతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 7 శనివారం రోజు నుంచి వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. మండపం వద్ద టపాసులు, అగ్నికి కారణమగు వస్తువులను ఉంచరాదని తెలియజేశారు. ప్రధానంగా రహదారుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. లౌడ్ స్పీకర్లను రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వినియోగించరాదన్నారు. నిబందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వినాయక మండప నిర్వాహకులపై పోలీస్‌శాఖ అధికారులు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

కంబదూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అండేపల్లి, ములకనూరు గ్రామాల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ వనజ అక్కమ్మ ఆదేశాల మేరకు సూపర్ వైజర్లు జ్యోతి లోఖ్ని, పద్మజా ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు పౌష్టికాహారం అందజేసి సీమంతాలు నిర్వహించారు. కార్యకర్తలు ఇంటి వద్ద తయారు చేసి తీసుకువచ్చిన పిండి వంటకాల స్టాళ్లను పరిశీలించి అనంతరం వాటిని గర్భిణీలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీలకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేస్తే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు తేజ, అంగన్‌వాడీ టీచర్లు పద్మవతి, కార్యకర్తలు తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎన్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని డాక్టర్ రాణి సుస్మిత చేతులు మీదుగా మట్టి వినాయకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. పర్యావరణ రహితంగా ఈ వినాయక చవితిని జరుపుకోవాలని, ప్రస్తుతం పెద్ద పెద్ద విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో చేయడం వల్ల పర్యావరణానికి హాని కలిగిస్తాయి. మట్టితో కాయగూరలతో పండ్లతో, బెల్లంతో చేసిన విగ్రహాలు వాడాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక అధికారి డాక్టర్ కె.శ్రీధర్, అధ్యాపకులు రాధాకృష్ణ, లక్ష్మినారాయణ, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

పొష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కుందుర్పి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ప్రాముఖ్యతపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేది నుంచి 30వ తేది వరకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పౌష్టికారం గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు పాలిచ్చే తల్లులకు ఇటువంటి పౌష్టికాహారం తీసుకోవాలని వాటి పోషక విలువలు గురించి తెలియజేశారు. ముఖ్యంగా పోషక విలువలు లోపం వల్ల వచ్చే వ్యాధులు గురించి కూడా పిల్లలకు వచ్చే ప్రోటీన్ వచ్చే వ్యాధులు మహిళలకు వచ్చే రక్తహీతన గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాల్య వివాహము వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు.

సిడిపిఓ పదవీ విరమణ...

పధవి విరమణ సభలో మాట్లాడుతున్న పిడి శ్రీదేవి...

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న ప్రభావతి పధవి కాలం ముగిసినందున పధవి విరమణ వేడుకలను రాయదుర్గం డ్వామా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత నూతన సిడిపిఓ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్(పిడి) శ్రీదేవి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిడిపిఓ ప్రభావతి వృత్తిలో భాగంగా ఎనలేని కృషి చేసిందని, తమ ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహించారని, ఐసిడిఎస్ శాఖ పరిధిలో పౌష్టికాహారం, చిన్నపిల్లల ఆరోగ్యం, మెరుగు విధానం తదితర అంశంపై ప్రాజెక్టు పరిధిలో సూపర్వైజర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించి మెరుగైన సేవలు అందించారన్నారు. అనంతరం ఆమెను అందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో ఉన్న సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ...సిపిఐ

రాయదుర్గం, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

విరాళాలు సేకరిస్తున్న సిపిఐ నాయకులు...

పట్టణంలో బళ్ళారి రోడ్డు, వినాయకనగర్కిల్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం సిపిఐ నాయకులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ఉభయగోదావరి కృష్ణా జల్లాలలో వరద బాధితులకు రాజకీయాలకు అతీతంగా విరాళాలను సేకరించడం జరుగుతోందన్నారు. విరాళాల ద్వారా సేకరించిన రూ.8040నగదును జిల్లా సిపిఐ పార్టీకి అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విపత్తు సంభవించినప్పుడు ముందస్తుగా వాలంటీర్లను సహాయ కార్యక్రమాలకు ఉపయోగించి ఉంటే ఇంత ముప్పు జరిగి ఉండేది కాదన్నారు. రాయదుర్గం ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా సహాయ కార్యదర్శి గురుస్వామి, రాయదుర్గం మండల కార్యదర్శి పూజారి దుర్గన్న, గుమ్మఘట్ట మండల కార్యదర్శి ఎం.తిప్పేస్వామి, ఏపి రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు ఎన్.నరసింహులు, కణేకల్లు మండల కార్యదర్శి గౌనిపీర, ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదరినశ పార్వతి, సిపిఐ కార్యకర్తలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన...

అవగాహన కల్పిస్తున్న దృశ్యం..

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే స్కూల్‌లో విద్యార్తులను ఉద్దేశించి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లాస్థ వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ రాయదుర్గం హెచ్ఎం. శ్రీదేవి ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఎచ్ఐవి/ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమంను ఉద్దేశించి సుఖవ్యాధులు, క్షయ వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధిగ్రస్తుల పటన్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి, సుఖ వ్యాధుల గురించి, చికిత్స, కండోమ్ యొక్క ఉపయోగం, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏఆర్‌టి మందులు, ఏపిఎస్ఏసిఎస్ ఏపిఐ టోల్ ఫ్రీ నెంబర్ 1097గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీటకంఠ, హెడ్‌మాస్టర్ శ్రీదేవి, ఎఎన్ఎం పార్వతి, అరుణ, స్కూల్ స్టాప్ మరియ మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, ఔట్రిచ్ వర్కర్స్, పీర్ ఎడ్యుకేటర్స్, మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల మహా సభ

శెట్టూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి

శుక్రవారం ఉదయం 10 గంటలకు సింధూర మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో 21వ వార్షిక మహా సభను మండల కన్వీనర్ తిప్పే స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామ సంఘాల నుంచి కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎస్ లీడర్ గోవిందమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘాలు/గ్రామ సంఘాలు/మండల సమాఖ్య సుస్థిరత బలోపేతం గురించి ఎపిఎం సర్దానప్ప తెలియజేశారు. అధ్యక్షురాలిగా ములకలేడు గ్రామం నుంచి రామలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా ఎర్రబోరపల్లి నుంచి సన్నక్క, సెక్రెటరీగా శెట్టూరు నుంచి అనితమ్మ, జాయింట్ సెక్రెటరీగా అయ్యగార్లపల్లి నుంచి లక్ష్మిదేవి, కోశాధికారిగా చింతర్లపల్లి గ్రామం నుంచి రామలక్ష్మిలను ఏకగ్రీవంగా ఇసి మెంబర్స్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు కుమార్, మండల మ ఆజీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పిటిసి గురు, మాజీ ఎంపిపి రామరాజు, టిడిపి నాయకులు నగేష్, హనుమంతరెడ్డి, ఎపిఎం సర్దానప్ప, ఎల్‌సి కామరాజు, స్త్రీనిధి మేనేజర్ రంగనాథ్, సిసి శ్యామన్న, సిసి మంజునాథ్, సిసి రమేష్, సిసి తిప్పేస్వామి, ఎంఎస్ అకౌంటెంట్ విఓఎలు పాల్గొన్నారు.

హిందూపురం కమీషనర్ ఆధ్వర్యంలో విజయవాడలో పారిశుద్ధ్య పనులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వంద మంది పారిశుద్ధ్య కార్మికులు విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఒక్కటైన ఆయోధ్య నగర్‌లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధుల్లో బురద చెత్తాచెదారం తొలగింపు పనులను మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి దగ్గరుండి చేయించారు.

తల్లీబిడ్డలను కాపాడిన పోలీసులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

తల్లీబిడ్డలతో పోలీసులు

హిందూపురం రెండవ పట్టణ పోలీ సుస్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన చైత్ర అనే మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మ హత్య చేసుకునేందుకు రైల్వే ట్రాక్ మీదకు వెళ్లగా 100 సమాచారం అందించగా వెంటనే రెండవ పట్టణ పోలీసులు స్పందించి తల్లీబిడ్డలను రక్షించారు. తల్లీబిడ్డలను రక్షించడంపై జిల్లా ఎస్పి రత్న స్పందిస్తూ టూటౌన్ ఏఎస్ఐ నాయక్, సుధాకర్, రామాంజినేయులును ప్రత్యేకంగా అభినందించారు.

వరదబాధితులకు ఐఎంఏ విరాళం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

హిందూపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు విజయవాడ వరద బాధితులకు 1.10 లక్షల రూపాయలను విరాళంగా అందచేశారు. హిందూపురం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుప్రవీణ్‌లు సైక్లోన్ రిలీఫ్ ఫండ్‌కు శుక్రవారం చెక్కు జారీ చేశారు.

పర్యావరణ రక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేయండి

-ఆర్డిఓ చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

కళ్యాణధుర్గం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆర్డిఓ రాణిసుస్మిత

పర్యావరణాన్ని సంరక్షించుకోవడం అందరి బాధ్యతని, వినాయక చవితి పండుగ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల కంటే మట్టి వినాయక విగ్రహాలను పూజలు చేయడం ద్వారా పర్యావరణానికి జరిగే నష్టాన్ని నివారించవచ్చని ఆర్డిఓ రాణి సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో శ్రీ విరక్తిగవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రాణిసుస్మిత చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-అర్డినేటర్ డా॥శ్రీధర్ కోనంకి,ఉపన్యాసకులు రాధాకృష్ణ, లక్ష్మినారాయణ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

బెలుగుప్ప, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

విరాళాలు సేకరిస్తున్న శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు

మండల కేంద్రంలో శుక్రవారం రోజు శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు రోజుల నుంచి వర్షాలు రావడం వల్ల కృష్ణా నది పొంగి పొర్లి నీళ్లు రావడం వల్ల గుంటూరు, కృష్ణ జిల్లాల్లో అనేక లక్షల మంది నీళ్లురావడం వల్ల వారి సహాయం కోసం విరాళాలు సేకరించి వారికి అందజేస్తామని ఆయన తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించి సీఎం నిధికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను విద్యార్థులకు అందజేశారు

బెలుగుప్ప, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మట్టి విగ్రహాలను అందజేస్తున్న మండల పరిషత్ అధికారి

మండల కేంద్రంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మండల పరిషత్ అధికారి రామచంద్ర, కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఆ పార్టీ శాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ.. మట్టి వినాయకులతోపాటు ఒక మొక్కను కూడా అందజేశారు. ప్లాస్టరాఫ్ పారిస్ లాంటి వినాయకులను వాడవద్దని అవి వాతావరణ కాలుష్యాన్ని కలుగజేస్తాయన్నారు. మట్టి వినాయకులు నీటిలో వేసినా కూడా కరిగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రేషన్ గార్డెన్‌తో కూరగాయలతో విద్యార్థులకు ఆరోగ్యం

కనగానపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రవి కిరణ్ న్యూట్రేషన్ గార్డెన్ పెంపకం చేపట్టారు. పాఠశాల ఆవరణం కొద్దిపాటి స్థలంలో న్యూట్రేషన్ గార్డెన్‌లో సేంద్రీయ పద్ధతిలో కూరగాయ రకాలైన మిరప, టమోట, కాకర, వంకాయ, చిక్కుడు, బెండ, ఆకుకూరలు దాదాపు 15 రకాల కూరగాయాలను గార్డెన్‌లో విత్తనాలను నాటడం జరిగింది. ప్రిన్సిపాల్ రవికిరణ్ మాట్లాడుతూ.. సేంద్రీయ పద్ధతిలో నాటిన కూరగాయాలను తినడం వల్ల విద్యార్థులకు మంచి పోషకాలు అందుతాయని దీంతో వారు శారీరకంగాను దృఢంగా తయారవుతారని అలాగే గార్డెన్‌లో తాజా కూరగాయాలను ఎప్పటికప్పుడు తెచ్చుకొని వంటలకు ఉపయోగించుకోవచ్చని ఇలా ప్రకృతి సిద్ధంగా పండిన వంటలను కూరగాయాలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలని అన్నారు.

వికసిత్ ఆంధ్ర-2047 ప్రణాళికలుసిద్ధం చేయండి

- జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 06,ప్రభాతవార్త ప్రతినిధి:

సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

వికసిత్ ఆంధ్ర 2047కు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిపిఒ విజయ్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రాన్నయేడాదికి 15% వృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. అన్ని ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాలలో విశిష్టత సాధించిన విజయాలు, గాధలు, కేస్ స్టడీ డిపార్ట్‌మెంట్ వారిగా నివేదికలు సిద్ధం చేసి డాక్యుమెంట్ తయారుచేయాలని సంబంధిత హెచ్ఓడిలను ఆదేశించారు. హార్టికల్చర్ యాక్షన్ ప్లాన్ ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఇందులోఎఫ్‌పిఓలనుజోడించాలని, ఉద్యానవన, జంతురకాల వివరాలు చూపించాలని, మండలాలు, క్లష్టర్ల వారీగా గొర్రెల షెడ్లు మంజూరు కోసం వినతిపత్రం నివేదికలు సిద్ధం చేయాలని, మేకమాంసం, పాలుత్పత్తిరెండు నివేదికలు యాక్షన్‌ప్లాన్‌లో పొందుపరచాలన్నారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 41, యుపిహెచ్‌సి 18, మొత్తం 59 ఉన్నాయని, ఓపిశాతం పేరిగేవిధంగా వైద్యసిబ్బంది ఉండాలని,అందుకు దిఎంఅండ్ హెచ్ఓ, డిసిహెచ్ఎస్ఆధ్వర్యంలో ప్రణాళికలుచేపట్టాలన్నారు.మెగా పార్కులు, క్లష్టర్‌వారీగా నివేదికలు సిద్ధం చేయాలని, మెగా టెక్స్‌టైల్స్ పార్కు చర్యలు చేపట్టాలని, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన యువత వివిధ కంపెనీలలో ఉద్యోగంలో చేరారా? లేదా? వారు నివేదికలు సిద్ధం చేయాలన్నారు. హాస్టల్‌లోఉండేవిద్యార్థులు మంచిపౌష్టికాహారం అందించాలని, సంక్షేమ వసతిగృహాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్‌అధికారి పద్మావతమ్మ, వసతిగృహాల సంక్షేమఅధికారులు శివరంగ ప్రసాద్, మోహన్‌రావు, హౌసింగ్‌పిడి వెంకటనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, డిఎంహెచ్ఓ మంజువాణి, ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరీ, డిఆర్‌డిఎ పిడినరసయ్య, పరిశ్రమలశాఖ జిఎంచాంద్‌బాషా, ఎపిఐసిసి సహాని, ఎపిఎంఐపిడి సుదర్శన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోషన్ అభియాన్ గోడపత్రికలు విడుదల : జాతీయపోషక ఆహార మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరికీపోషక ఆహారం అందించాలన్నదే పోషన్‌అభియాన్ ముఖ్య ఉద్దేశ్యంఅనిశ్రీసత్యసాయిజిల్లాకలెక్టర్ టిఎస్.చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో మీ కోసం సమావేశ మందిరం నందు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో 7వ రాష్ట్రీయ పోషణ్ మహా పోషకాహార మాసోత్సవాలుసెప్టెంబర్ 2024 గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోమహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధికారి నాగమల్లేశ్వరీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ పోషకాహార మాసోత్సవాల్లో విద్యార్థులకు, ప్రజలకు ఆహార పదార్థాలపై మరింత అవగాహనకల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంతో బలంగా ఉండడంతోపాటు ప్రజల మనస్సు, శరీరం ధృడంగా ఉన్నప్పుడు వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమౌతుందన్నారు.

ఏడు మందిని రిమాండ్‌కు తరలింపు...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలో ఈ నెల 3వ తేదీన జరిగిన గొడవ కేసులో ఏమందిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కల్యం గ్రామంలో గొడవ కేసులో 24మందిపై కేసు నమోదు చేశామని, అ నేపథ్యంలలో కల్యం గ్రామానికి చెందిన లోకేష్, మరో ఏడు మందిని కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. దీంతో 14రోజుల పాటు వీరిని రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. వీరిని అనంతపురం జైలుకు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఐదు రోజుల్లోనే వికలాంగుల కుటుంబానికి కొళాయి ఏర్పాటు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే వేయించిన కొళాయిని చూపుతున్న దృశ్యం

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో గత నెల 31వ తేదీన ఎరిస్వామికి చెందిన ఒకే కుటుంబంలో ఐదు మంది వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా పాల్గొని రూ.40వేలు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటిలో అందరూ వికలాంగులుగా ఉన్నందున మంచినీటి కొళాయి లేక ఇబ్బంది పడుతున్నామని విజ్ఞ

03ATP06_03ATP06.qxd 06-09-2024 PM 11:14 Page 1

పర్యవరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను వాడుదాం - బిజెపి నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పర్యవరణ పరిరక్షణకై మట్టి వినాయక విగ్రహాలను వాడుదామని బిజెపి జిల్లా కార్యదర్శి అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో బీజేపీ నేత అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యవరణ పరిరక్షణతోపాటు ప్రకృతిని కాపాడిన వారమవు తామన్నారు. కాలుష్య నివారణకై మట్టి విగ్రహాలను వాడుదామని పిలుపునిచ్చారు. వినాయకుడి అనుగ్రహంతో భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాతీయ భావం పెంపొందేలాఘనంగా వినాయక చవితి వేడుకల్లో యువత పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి కోనంకి శ్రీధర్, అంజిబాబు, చంద్రశేఖర్, లక్ష్మణ్, కుళ్లాయప్ప, మల్లీశ్వరి, నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరించారు. హిందువుల తొలి పండుగ వినాయక చవితి మనము ఏ కార్య క్రమాన్ని చేపట్టినా మొదటి పూజ వినాయకునికి జరిపిస్తాము. పాఠశాల ఆవరణంలో వినాయకుని విగ్రహానికి ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రిన్సిపాల్ తబస్సుం, ఏఓ గోపాల్ డీన్‌లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు నీరజ, భారతి, మంజుల, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి - సిఐ

పుట్లూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ సుబ్ర మణ్యం తెలియచేశారు. మండల కేంద్రంలోని పోలీ సుస్టేషన్‌లో మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిన్నారు. వినా యక ఉత్సవాలను ఎవరికి అసౌకర్యం, ఇబ్బందులు కలిగించకుండా ఆహ్లాదవాతావరణంలో జరుపుకోవాల న్నారు. గణేష్ మంటపాలు, పందిళ్ల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానం సేవలు వినియో గించు కోవా లన్నారు. అనుమతులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలని, ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. పోలీసు, అగ్నిమాపక, పుర పాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతి ఇవ్వడమే సింగిల్‌విండో విధానం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ మతసామ రస్యా

మాట్లాడుతున్న సిఐ సుబ్రమణ్యం

న్ని పాటించాలని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా కమిటీ సభ్య లు బాధ్యత వహించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలోనే ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో వుండాలన్నారు. అవసరమున్న మంట పాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ హేమాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి - సిఐ

యల్లనూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని రూరల్ సిఐ సుబ్రమణ్యం తెలియచేశారు. యల్లనూరు మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిన్నారు. వినాయక ఉత్సవాలను ఎవరికి అసౌకర్యం, ఇబ్బందులు కలిగించకుండా ఆహ్లాదవాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతిఒక్క రూ మత సామరస్యాన్ని పాటించాలన్నారు. ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురిచేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో వుండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. డిజెలకు అనుమతి లేదన్నారు. నిమజ్జనం ప్రాంతాల్లోకి పిల్లలను తీసుకెళ్లరాదని సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్రమణ్యం

సాయి విజ్ఞాన్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో వినాయక చవితి నిర్వహించడం జరిగింది. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి .శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపా ధ్యా యులు జి.లావ ణ్యరామ్ పాల్గొన్నారు. అతనే వినయ వృత్తాంతం చెప్పడం జరి గింది. ప్రతి వినాయక చవి తిని పర్యావరణ రక్షణ వృత్తాం తం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిద ండ్రులు ఆనందంగా పాల్గొన్నారు. పూజలు చేసి తీర్థప్రసాదాలతో ముగించారు.

వినాయక చవితి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక అశోక్ నగర్‌లోని మినర్వా పాఠశాలలో ఉత్సాహ భరి తంగా ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పా ండెంట్ శ్రీ భాస్కర్‌రెడ్డి మాట్లా డుతూ.. రేపటి పౌరులను సమర్థులుగా తయారు చేసే శక్తి ఒక్క ఉపా ధ్యాయులకే ఉందని చెప్తూ, రాధాకృష్ణన్ జీవిత ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిం చారు. పిల్లలు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ చిరుకానుకలు అందించారు. కా ర్యక్రమం చివరలో కేక్ కట్ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులు పంచి పెట్టా రు. ఇవి ఉత్సాహభరితంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మోక్షిత్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మోక్షిత్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వ హించారు. ఇందులో భాగంగా టీచర్స్‌ని సన్మానించారు. అలాగే ఉపాధ్యాయుల గురించి, కరస్పాం డెంట్ సుబ్బారెడ్డి విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణ గురించి తెలియా జేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై.లక్ష్మి తదితరులు విద్యార్థులకు పలు సచ నలు, స ల హాలు అం దించారు.

ఉపాధ్యాయ దినోతవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పొట్టికాహార మాసోత్సవాలు

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ ప్రాజెక్టు కింద ఉన్న నేతాజీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం లో పౌష్టికా హార మాసో త్సవం జరుపుకు న్నారు. గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. అలా గే బాల సంజీవిని కిట్టు గర్భ వతు లు, బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు, బాలింతలు, తల్లులు, ఎఎన్ ఎంలు, అంగన్వాడీ టీచర్లు నిర్మల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టికాహార మాసోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

నగరవ్యాప్తంగా వినాయక విగ్రహాలు పంపిణీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని పలుచోట్ల మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విగ్రహాలను తీసుకెళ్లారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి సర్కిల్ వద్ద వున్న పార్టీ కార్యాలయం ఆవరణలో దాదాపు 1000 మట్టి వినాయకుని విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వినాయక కేటరర్స్ ఆధ్వర్యంలో : వేణుగో పాల్‌నగర్‌లో వున్న వినాయక కేటరర్స్ ఆధ్వర్యంలో 300 మట్టి వినాయకుని విగ్రహాలను వైసిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, మూడవ పట్టణ ఎస్ఐ నగేష్ చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన వినాయక కేటరర్స్ యాజ మాన్యాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు.

సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో : సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను పూజించడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు చేసిన వారమవుతాన్నారు. ప్లాస్టరాఫ్ ప్యారీస్‌తో చేసిన విగ్రహాలు వాడడం వల్ల ప్రకృతి అసమతౌల్యం ఏర్పడుతుందని తెలిపారు. మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేసిన సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

మినర్వా పాఠశాలలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక అశోక్‌నగర్‌లోని మినర్వా పాఠశాలలో వినాయక చవితి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగలు దాగి ఉన్న ప్రకృతి ఆరాధనను సూచించారు. మనకు విద్యా బుద్ధులను ప్రసాదిస్తూ సమ స్యలని విఘ్నాలను వినాయకుడు ఏ విధంగా తొలగిస్తాడు అని పురాణాలను ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మిఠాయిలు పంచిపెట్టారు.

పని సర్దుబాటులో వచ్చిన అప్పీలన్నింటినీ వెంటనే పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జోన్ సమావేశం ఉపాధ్యాయ భవన్ అనంతపురంలో జిల్లా కార్యదర్శి ఎం.సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర శ ఇశ బి.నర సింహులు హాజరై మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పని సర్దుబాటులో అనేక సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తేవడం జరిగింది. వాటిలో కొన్ని సమ స్యలను పరిష్కారం కాలేదు. మండల స్థాయిలో ఎస్జీటి టీచర్లకు సంబంధించి సీనియర్ జనియర్ విషయంలో కొన్ని అప్పీ లను విద్యాశాఖ అధికారి దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ నేతలు పాల్గొన్నారు.

శింగనమల చెరువును పరిశీలించిన వసంత బాబు

చెరువును పరిశీలిస్తున్న ఆర్డిఓ వసంత బాబు

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగ రాయల చెరువును శుక్రవారం ఆర్డిఓ వసంతబాబు, డిఎస్పీప్ర తాప్ కు మార్ ముస్సిపల్ కమిషనర్, శింగనమల తహ శీల్దారు బ్రహ్మయ్య, అనంతపురం తహశీ ల్దారు హరి కుమార్‌లు, వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసి న ఏర్పాటు చేసిన వినాయక వి గ్రహాలు నిమజ్జనం కొరకు శింగనమల పాత మరువ వద్ద స్థలాన్ని పరిశీలించారు.

సిఐ కౌలుట్లయ్యను కలిసిన డేగల కృష్ణ మూర్తి

సిఐ కౌలుట్లయ్యకు పూల బొకేను అందిస్తున్న డేగల

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

.శింగనమల సర్కిల్ ఇన్స్‌పె క్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీక రించిన సిఐ కౌలుట్లయ్యను జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతి నిధి డేగల కృష్ణమూర్తి శుక్రవా రం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యా లయంలో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరిం చి పూల బొకేను అందిం చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు డేగల శ్రీనివా సులు కోయగూర పెద్దన్న, తరిమెల చిరంజీవి, ఎం.ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అనంతలో హోరాహోరీగా దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

మొదటిపేజి తరువాయి... పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగతా ఆరు వికెట్లను ఇండియా సి జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశారు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ జట్టు బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్2 అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

ఇండియా జట్టు-డి జట్టు తడబాటు : ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సిలెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి, ఇండియా-డీను కట్టడీ చేశారు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కిల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్ష్‌దీప్‌సింగ్, రికీఐయిలను పెవిలియన్‌కు పంపారు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించారు. దీంతో ఇండియా-డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ ప్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కిల్ అర్ధ సెంచరీలతో జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా మిగతా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీఐయి 44 (5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశారు. ఇండియా-డి జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

స్థానిక టిడిపి నేతలే.. ఇసుక ఐరన్ ఓర్ అక్రమంగా తరలిస్తున్నారు

మొదటిపేజి తరువాయి... వెల్లడించారు. పేరుకు నాపై ఆరోపణలు చేస్తూ స్థానిక టిడిపి నాయకులే ఐరన్ ఓర్‌ను, స్పాంజ్ ఐరన్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అవినీతి అక్రమాలను సీఎం చంద్రబాబునాయుడుకి, ఇతర మంత్రులందరికీ ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వస్తున్నానని, రాష్ట్ర మంత్రుల సెల్‌ఫోన్‌లతో ఒక గ్రూపు క్రియేట్ చేసి ఆ గ్రూపులో అక్రమాల చిట్టాను తెలియజేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా డి.హీరేహాల్ మండలం సిద్దాపురంకు చెందిన ఒక టిడిపి నేతతోపాటు 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. రాయదుర్గం నియోజకవర్గంలో నాకు ఎవరితోనూ లంచాలు తీసుకునే కర్మ పట్టలేదన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం ఐరన్ ఓర్ టిడిపి వర్గీయులే తరలి స్తున్నారని, దీని వెనుక కాలవ శ్రీనివాసులు ఉన్నారన్నారు. ఎన్నికల సమ యంలో తాను బిజెపిలో చేరిన తర్వాత కాలవ గెలుపుకోసం ఎంతో కష్టపడి, ఎంతో ఖర్చు పెట్టుకున్నాను. అందుకే టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివా సులుకు దాదాపు 40వేల మెజార్టీ వచ్చిందన్నారు. 2014 ఎన్నికల్లో నేను కాలవ తలపడ్డామని కేవలం 1600, 1700 మెజార్టీతో కాలవ అప్పట్లో గెలిచినట్లు గుర్తు చేశారు. రాయదుర్గం స్థానం నుంచి నాలుగు సార్లు నేను పోటీ చేసి మూడు సార్లు మంచి మెజార్టీతో గెలిచానని ఆయన వెల్లడించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని, నాక ంటే తాను ఎమ్మెల్యేగాఉన్నప్పుడు రాయదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కు వ చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలనే వదులుకుంటానని మాజీ ఎమ్మె ల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కార్యక్ర మాలకు సంబంధించి గత పదేళ్లుగా వక్క సురేష్ అనే వ్యక్తి వాట్సాప్‌లో ఫార్వర్డ్ చేస్తుంటారని ఆయన వెల్లడించారు. ఆ వక్క సురేష్ స్పాంజ్, ఐరన్ ఓర్ అసోషియేషన్ నాయకుడు శ్రీమన్నారాయణ తనపై చేసిన ఆరోపణలు కూడా అన్ని వాట్సాప్ గ్రూపులకు ఫార్వర్డ్ చేశారని ఆయన వెల్లడించారు. దీనిని బట్టి శ్రీమన్నారాయణ తనపై చేసిన ఆరోపణల వెనుక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హస్తం ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలోనూ ఇప్పుడు రాయదుర్గం ప్రాంతంలో జరుగుతున్న ఐరన్‌ఓర్ అక్రమ రవాణాపై విచారించాలని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని తాను విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అదే సమయం లో రాయదుర్గం ప్రాంతంలో ప్రస్తుతం ఎవరైనా ఇసుక, ఐరన్ ఓర్‌ను అక్ ంగా తరలిస్తే ఊరుకునేది లేదని ఆయన వెల్లడించారు. స్థానిక టిడిపి నేత లు చేసిన అవినీతి అక్రమాలపై మరిన్ని రుజువులు సంపాదించి మళ్లీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు.

డాక్టర్ల సలహాతోనే ఆయుర్వేద మందులు వాడాలి - ఔషధ నియంత్రణశాఖ ఏడి రమేష్‌రెడ్డి

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఆయుర్వేద డాక్టర్ల సలహా తీసుకుని ఆయుర్వేద మందులు వాడాలని ఔషధ నియంత్రణశాఖ ఏడి రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఔషధ తనిఖీ అధికారి హనుమన్నతో కలిసి ప్రభాతవార్తతో మాట్లాడుతూ గురువారం అనంతపురం నగరంలోని నారాయణపురంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలకు సిద్ధంగా వుంచిన వివిధ రకాల ఆయుర్వేదిక్ మందులను గుర్తించి సీజ్ చేశామన్నారు. ఆయుర్వేద మందుల గురించి ప్రజలకు అవగాహన కలిగి వుండాలన్నారు. ఆయుర్వేద మందులు కొనుగోలు సమయంలో వైద్యుల సలహా సూచనలు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి కలిగిన ఆయుర్వేద మందుల దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయుర్వేద మందులు ఎవరైనా విక్రయించాలని చూసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి - ఎస్ఐ

అమడగూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. అమడగూరు పోలీసుస్టేషన్‌లో శుక్రవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి పండుగను ప్రశాం తంగా జరుపుకోవాలన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రతి గ్రామంలో విగ్రహాల నిమజ్జనానికి అనుమతిస్తున్నామన్నారు. వేడుకల్లో డిజెలు లాంటి వారాదన్నారు. చట్టాన్ని అతిక్రమించినా, గొడవలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, మండలంలోని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన

పుట్లూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజలకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ లక్ష్మినారాయణమ్మ శుక్రవారం అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శుకవారం మండలంలోని నూరేపల్లిలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది. ఎలా రాదు, ఒకవేళ హెచ్ఐవి పాజిటీవ్ అయితే ఏఆర్‌టి మందులు తీసుకుని వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. యువత హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి వుండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా వుండి మంచి మార్గంలో నడిచే విధంగా వుండాలని అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రేమతో కలిసి మెలిసి వుండాలని వారిని వివక్షతకు గురిచేయరాదన్నారు. అలాగే టిబి

గ్రామ సౌకర్ల సమస్యల పరిష్కారానికి కృషి - రాష్ట్ర అధ్యక్షులు

సమావేశానికి హాజరైన గ్రామ సౌకర్లు

యాడికి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గ్రామ సౌకర్ల సమస్యలు వుంటే వాటిని జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులకు తెలియచేసి వా టిని పరిష్కరించుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ గ్రామ సౌకర్ల సంఘం గరికపాటి బ్రహ్మ య్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సౌకర్ల సమావేశాన్ని గ్రామ సౌకర్ల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అమరావతి జెఎసి అధ్యక్షులు వెంకటేశ్వర్లు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జిల్లా సహాయ అధ్యక్షులు మండల అధ్యక్షులు ఓబులేసు, చంద్రమోహన్, పెద్దక్క, పెద్దన్న, రంగనాయకులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - వైద్యాధికారి శ్రీరామ్

రసాయనాలు పిచికారి చేస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని 1వ నెంబర్ సచివాలయం పరిధిలోని ప్రజలకు మలేరియా, డెంగ్యూ, తదితర విషజ్వరాలపై అవగాహన కల్పించారు. నీటి తొట్టిలో వున్నటువంటి లార్వాలను తొలగించడానికి నీటి తొట్టిలను శుభ్రపరుచుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల్లో అబేట్ రసాయనాన్ని పిచికారి చేశారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ నీటి తొట్టిలను శుభ్రం చేసుకుని ఆరబెట్టి తరువాత నీటిని నింపుకోవాలన్నారు. కత్తిమానువల్లిలో 104 కార్యక్రమంలో ప్రజలకు మలేరియా, డెంగ్యూపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా ప్రాంతీయ అధికారి శ్రీనివాసులు, డాక్టర్ శ్రీరామ్‌కుమార్, సూపర్‌వైజర్ రాంప

04ATP06_04ATP06.qxd 06-09-2024 PM 10:45 Page 1

అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

రాంపురంలో ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభోత్సవ సభలో మంత్రి సవిత

పెనుకొండ, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్ఎస్.సవిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించిన తదనంతరం ఆమె సభలో ప్రసంగించారు. బీసీ విద్యార్థులకు మరోసారి మంచి రోజులు వస్తున్నాయని ఆమె అన్నారు. పెనుకొండలో తన స్వగ్రామం రాంపురంలో ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతితో కూడిన ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో ఎన్టీ రామారావు సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలనను సాగిస్తున్న సీఎం చంద్ర బాబు సైతం సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఏటా భారీ ఎత్తున నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న రెసిడెన్షియల్ స్కూళ్లన్నీ టిడిపి ప్రభుత్వాల హయాంలోనే ఏర్పడినేవనని అన్నారు. టిడిపి ప్రభుత్వాల ముందు చూపు వల్ల నేడు ఎందరో బీసీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లోన్ల ఉన్నారన్నారు. రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం, కర్నూలులో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని సీఎం చంద్రబాబును కోరగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా మరో ఆలోచన లేకుండా చంద్రబాబు నియోజకవర్గానికి బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేశారన్నారు. గడిచిన అయి దేళ్లలో జగన్‌రెడ్డి అసమర్థ పాలనలతో బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో నలిగిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల మర మ్మతులకు సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. దీంతో బీసీ రెసిడె న్షియల్ స్కూల్లో విద్యార్థుల జీవితాలు నరక ప్రాయంగా మారాయ న్నారు. నా బీసీలు... నా ఎస్సీలు... నా ఎస్టీలు.. అని కబుర్లు చెబుతూ జగన్‌రెడ్డి కాల యాపన చేశారన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన

సభలో ప్రసంగిస్తున్న మంత్రి సవిత

పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి సవిత.

భవనాలకు రం గులు వేయడం తప్ప మరే అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి, నిర్మించిన రెసిడెన్షియల్ హాస్టళ్ల భవనాలు 80 నుంచి 90శాతం పూర్తయ్యాయని, వాటిని కూడా పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే రాంపురం రెసిడెన్షియల్ స్కూల్లో బోధన ప్రారం భిస్తున్నామని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఆమె వెల్లడి ంచారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తాత్కాలిక భవనంలో రెసిడె న్షియల్‌ను ప్రారంబి ంచామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి సొంత భవ నం సిద్ధం చేస్తామని తెలిపారు. నిధులు సిద్ధంగా ఉన్నయని, అధికారులు స్థలం చూపించగానే భవన నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా బాస్కర్, రెసిడెన్షియల్ పాఠశాలల కార్యదర్శి కృష్ణ మోహన, ఇన్‌చార్జ్ ఆర్డీఓ శివరామిరెడ్డి, ఏజీఓ రాజేంద్రరెడ్డి, ఎంజేపి స్కూల్ కన్వీనర్ రమాదేవి, కో కన్వీనర్ సాగర్, ప్రిన్సిపల్ జమున, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు టి.మాధవనాయుడు, నరసింహులు, ట్రైలర్ ఆంజినేయులు, శ్రీరాములు, త్రివేంద్ర, వెంకటరమణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాగార్జున కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం ఎర్రగుంట్ల గ్రామం టిడిపి కార్యకర్త నాగార్జున విద్యుత్ షాక్‌తో మరణించడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి నాగార్జున కుటుంబానికి అండగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం బుక్క రాయ సముద్రం మండలంలోని ఇస్లాంపూర్ కాలనీకి చెందిన టిడి పి కార్యకర్త సుబహాన్ అనారోగ్య కారణంగా మరణించడంతో విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సుబహాన్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా

నాగార్జున మృతదేహానికి నివాలులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఆదుకుంటుందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిడిపి నాయకులు ముంటిమడుగు శ్రీనివాసులు, బిసి బాబు, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తీవ్ర జ్వరంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన డీఈవో

డిశ్చార్జ్ అయి నాలుగు రోజులు సెలవుపై పయనం

ఇన్‌చార్జ్ డీఈవోగా ఏడి క్రిష్ణయ్యకు బాధ్యతలు అప్పగింత

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి తీవ్ర జ్వరంతో గురువారం రాత్రి నగరంలోని పావని (ప్రైవేట్) ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. వైద్యులు సెలైన్ ఎక్కించడంతో కొన్ని గంటలకు జ్వరం తీవ్రత తగ్గింది. అక్కడ నుంచి నేరుగా తన కార్యాలయానికి వెళ్ళింది. శుక్రవారం టెక్స్‌బుక్స్ మేనేజర్ సమీక్షా సమావేశం అయిన తర్వాత ముందుగానే జిల్లా కలెక్టర్‌తో అనుమతి పొందిన విధంగా శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులు పాటు సెలవుపై వెళ్ళాలని నిర్ణయించారు. అయితే శుక్రవారం ఉదయం కూ డా జ్వరం పూర్తిగా తగ్గకపోవడంతో ఆ విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లాకు వచ్చిన జేడీ దృష్టికి తీసుకెళ్ళి ఆ రోజు కూడా సెలవు కోరి (మొత్తం నాలుగు రోజులు) ఉదయం 11 గంటల సమయంలో తన స్వంత ఊరు కడపకు బయలుదేరి వెళ్ళారు. డీఈవో తిరిగి వచ్చేంత వరకు ఇన్‌చార్జ్ డీఈవోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి-1గా పనిచేస్తున్న క్రిష్ణయ్యకు బాధ్యతలు అప్పగించారు. డీఈవో గత కొన్ని నెలలుగా పలు ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి తోడుగా వారం క్రితం ఇంట్లో కాలు జారి పడింది. దీంతో రెండు కాళ్లు వాపు రావడంతో నడవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అయినా కూడా అలాగే జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆర్జే కళాశాల డ్రామా హాల్‌కు పలు మార్లు కింద నుంచి పైకి ఎక్కడం, దిగడం చేశారు. గురు పూజోత్సవం వేడు క లు కూడా విజయవంతం అయ్యాయి. దీంతో జిల్లా కలెక్టర్ డీఈ వోను అభి నందించారు. జ్వరంతో బాధపడు తున్న డీఈవో త్వరగా ఆరోగ్యంగా కోలు కొని విధుల్లో చేరాలని విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, ఏసి, డీవైఈ వోలు, ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు, ఉద్యోగులు, సిబ్బంది ఆకాంక్షిస్తున్నారు.

డీఈవో బి.వరలక్ష్మి

నగరంలో ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

- నేషనల్ హైవే అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

- హెల్మెట్, సిసి కెమెరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర చర్యలపై చర్చలు - క్లీనింగ్, ప్లాంటేషన్, ఫ్లైఓవర్‌పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగర ప్రజలకు గత కొన్నేళ్లుగా వేదిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. తన క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్‌కుమార్, మేనేజర్ మురళీ కృష్ణ, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ హరి ప్రసాద్, ట్రాఫిక్ సిఐ రఘుప్రసాద్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ సమస్యలు, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం, నగరంలో సిసి కెమెరాల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర చర్యల గురించి ఆరాతీశారు. మరోవైపు కొన్ని చోట్ల రహదారులపై ఆక్రమణలు ఉండటం వలన సమస్యలు వస్తు న్నాయని అధికారులన్నారు. నగరంలో ప్రధాన రహదారులతోపాటు రుద్రం పేట, కళ్యాణదుర్గం, బళ్లారి బైపాస్‌లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నాయని వివరించారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది చర్చించారు. మరోవైపు రోడ్లన్నీ ప్రతి రోజు శుభ్రం చేయడంతో పాటు ప్లాంటేషన్, ఫ్లైఓవర్‌పై విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశిం చారు. త్వరలోనే ట్రాఫిక్ సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి నాయకుడు గంగారామ్, మున్సిపల్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయండి

-కూడేరు మండలంలో 132కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు 5 ఎకరాల భూమి కేటాయించండి

-కూడేరు మీదుగా రాయదుర్గం-అనంతపురం మధ్య హైలెవెల్ బిడ్జీ నిర్మాణానికి చర్యలు తీసుకోండి -జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌ను విన్నవించిన ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి పథకాల కార్మికులు 1,000 మంది నిరవధిక సమ్మె చేస్తుండటంవల్ల 6 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 910 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికులకు బకాయిలు జీతాలు చెల్లించి వారి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరా మిరెడ్డి మాట్లాడుతూ తాగునీటి పథకాల కార్మికులకు 8 నెలలుగా జీతాలు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పదుల సంవత్సరాలుగా పనిచేస్తున్నా సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ వారికి సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ నిధులను కూడా పక్కదారి పట్టిస్తున్నారని, సదరు ఖాతాలను సరిగా నిర్వహిం చడంలేదన్నారు. కార్మికుల కాంట్రాక్టు ఏజెన్సీ కాల పరిమితి మార్చి నెలకే పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు నూతన కాంట్రాక్టు ఏజెన్సీను ఏర్పరచ డానికి టెండర్లు పిలవడంగాని, పాత ఏజెన్సీలను రెనూ వల్ చేయడానికిగాని ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని దాని కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదురొ ంటున్నారన్నారు. గత్యంతరంలేని పరిస్థితుల్లోనే కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందని కార్మి కుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మీదుగా రాయదుర్గం -అనంత పురం (వయా జయపురం, బూదిగుమ్మ, రామసాగరం క్రాస్ రోడ్, కూడేరు) మధ్య దాదాపు 52 గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం పీఏబీఆర్ బ్యాక్ వాటర్ ప్రవాహం మీదు హైలెవెల్ బిడ్జీ నిర్మాణం చేపట్టడానికి దాదా పు 50 కోట్ల రూపాయలతో ప్రతిపా దనలు సిద్ధం చేసి పరిపా లన అను మతికై పంపగా గత ప్రభు త్వమే ఆమోదం తెలిపిందని కానీ ఇప్పటి వరకు టెం డర్లను పిలిచి పనులు ప్రారం భించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కూడేరు మండలంలో 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను దాదాపు 82 కోట్ల రూపా యల వ్యయంతో నిర్మిం చడానికి గత ప్రభుత్వం అను మతులు మంజూరు చేసిందని సదరు సబ్ స్టేషన్ నిర్మిం చడానికి రెవెన్యూశాఖ 5 ఎకరాల భూమిని కేటాయిం చలేదన్నారు. భూమి కేటాయింపు జరుగ పోవడంతో సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభం కాలేదని భూమి కేటాయింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు. సబ్ స్టేషన్ పూర్తి అయితే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నాణ్యమైన విద్యుత్ అందిం చడంతోపాటు రైతులకు 9 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి, లో ఓల్టేజీ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. వార్షిక ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం ఇంతవరకు నిర్వహించలేదని ఇప్పటికే సమయం మించిపోయిందని వెంటనే ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇరిగేషన్ బోర్డు సమావేశాన్ని ఈనెల 12న నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఎమ్మెల్సీకు తెలిపారు. ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉత్తమ ఎంఈవోలకు ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఈనెల 5వ తేదీ జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకల్లో జి ల్లా కలెక్టర్, ప్రజా ప్రతిని ధులు, డీఈవో చేతులు మీదుగా ఉత్తమ ఎంఈ వోలుగా అవార్డులు అం దుకున్న ఐదు మంది ఎంఈ వో లు వెంకట స్వామి, మల్లారెడ్డి, గురుప్రసాద్, ఓబుళపతి, హరి కృష్ణలను శుక్రవారం నగరం లోని జిల్లా సైన్స్ సెంటర్‌లో సాయంత్రం సాటి ఎంఈవోలు ఘనంగా స న్మానించి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్య త్తులో కూడా ఎంఈవోలు అందరూ కలిసి కట్టుగా ఉంటూ ముందుకెళ్ళాలని ఆకాక్షించారు.

ఉత్తమ ఎంఈవోలను సన్మానిస్తున్న ఎంఈవోలు

సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లుగా ఆర్‌టిడి విశ్వ విద్యా లయ ప్రొఫెసర్ వివి.మునిస్వామి, 3వ టౌన్ సిఐ కె.శాంతా లాల్, పాఠ శాల డైరెక్టర్లు సి.కరుణా కర్ బాబు, యం పి.శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.లావణ్యరాం పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి దిద్దేది ఒక్క గురువే అన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పంచి పెట్టారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సాయి విజ్ఞాన్ పాఠశాల సిబ్బంది

శ్రీ చైతన్య పాఠశాలలో ఏటిపి టెస్ బ్రాంచ్‌లో స్పోర్ట్స్‌డే సెలబ్రేషన్స్

ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ఏటిపి టెన్ బ్రాం చ్‌లో బి.ఎస్.రావు మెమోరియల్ లెవెల్ వన్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ ఘన ంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం సుబ్బారెడ్డి విచ్చేసి క్రీడా పథకాన్ని ఎగురవేసి తరువాత జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్రాంచ్ లెవెల్ వన్‌లో పాల్గొని విజేతలను విద్యార్థులకు ప్రథ మ బహుమతిగా గోల్డెన్, రెండవ బహుమతిగా వెండి పథకం, మూడవ బహుమతిగా బ్రాంచ్ మెడల్‌ను ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ.. జీవం ఉన్న ప్రతి ఒక్క ప్రాణికి వ్యాయామం ఎంతో అవసరమని, వ్యాయా మం చెయ్యడం మనిషి మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని తెలియ జేశారు. విద్యార్థులు కోలాటం డ్రిల్స్, వ్యాండ్ స్టిక్ డ్రిల్స్, కూలర్ ఫ్రూట్స్, హుల హుప్స్ డ్రిల్స్, డబెల్ డ్రిల్స్, దండల్ డ్రెస్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ పిఈటి విజయ్‌కృష్ణ, ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత, స్వాతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ అమరావతి, పిఈటి శివ ప్రసాద్, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, డాన్స్ మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన జనసేనపార్టీ

వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం.

పామిడి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురస్కరిం చుకుని శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో జనసే నపార్టీ మం డల అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో ప్రజలకు వినా యకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను వినియోగిద్దాం.. పర్యా వర ణాన్ని కాపాడు కుందామని జనసేనపార్టీ శ్రేణులు దాదాపు 101 వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేయించటం గమనార్హం. ఈసందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ మాట్లా డుతూ వినాయకుని విగ్రహాలను నీటిలో కరిగి పోకుండా రసాయన పదార్థా లతో తయారు చేయటం కారణంగా పర్యావరణానికి ముప్పువా టిళ్ళుతూ భావితరాలకు ప్రమాదం సంబవించే అవకాశం ఉందని అందు వల్ల అలాంటి విగ్రహాలను నెలకొల్పకుండా మట్టితో తయారు చేసిన విగ్ర హాలను మాత్రమే నెలకొల్పాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లా లుస్వామి, జగదీష్, వేణు గోపాల్, రోషన్ జమీర్, షేక్షావలి, భాజావలి, శరత్‌బాబు, భాస్కర్ గౌడ్, అర్జున్, రామాంజనే యులు, అష్టల్ తదితరులు పాల్గొన్నారు.